దుమ్ముతో చచ్చిపోతున్నం..

మామిడాలపల్లి శివారులో వాహనాలను అడ్డుకుంటున్న రైతులు, గ్రామస్తులు

వీణవంక, ఫిబ్రవరి 9: మామిడాలపల్లి శివారులో కల్వర్టుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం ఏడాదిన్నర కాలంగా పూర్తి కాకపోవడం.. తాత్కాలిక రోడ్డు మీదుగా నిత్యం వందల వాహనాల రాకపోకలతో వెలువడుతున్న దుమ్ముతో చచ్చిపోతున్నామంటూ ఆదివారం రైతులు, ప్రజలు ఆందోళనకు దిగారు. వాహనాలను అడ్డగించి, నిరసన తెలిపారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకల కారణంగా విపరీతమైన దుమ్ము లేస్తున్నదని, ఊపిరాడని దుమ్ముతో రోడ్డు పక్కనే పశువుల పాకలో ఉండే మాకల రమేశ్ అనే వ్యక్తికి చెందిన రెండు మూగజీవాలు మృతిచెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, కూరగాయల పంటలపై దుమ్ము పడి నష్టం వాటిల్లుతున్నదని, అసంపూర్తి బ్రిడ్జి నిర్మాణంతో ప్రమాదాలు జరిగి కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇక్కడ రైతులు మాకల రాజు, మాకల శంకర్, మాకల సమ్ముకుమార్, ద్యాగర రాజమల్లు, మాకల గణేశ్ తదితరులు ఉన్నారు.

మమ్మల్నడిగేవారెవరు.. ఎక్కడైనా తాగుతాం!

కొత్తపల్లి శివారులో మద్యం తాగుతున్న యువకులు

తిమ్మాపూర్, ఫిబ్రవరి 9: మమ్మల్ని అడిగేవారు ఎవరు.. ఎక్కడైనా తాగుతాం.. ఎవరొస్తారో చూస్తాం.. అనుకుంటున్నారో ఏమో మద్యం ప్రియులు.. వైన్సుల్లో మద్యం తీసుకోవడం, ఆ పక్కనే ఉన్న చెట్ల వద్దకు వెళ్లడం తాగడం కామన్‌గా మారింది. వైన్స్ నిర్వాహకులు కూడా అంతా మేము చూసుకుంటాం అని హామీ ఇస్తుండడంతో బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. మండలంలోని అల్గునూర్, తిమ్మాపూర్, నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పర్మిషన్‌తో వైన్‌షాప్‌లు ఉన్నాయి. వీటిల్లో కొన్ని మద్యం తాగేందుకు దాని పక్కనే పర్మిట్ రూంలను ఏర్పాటు చేశారు. ఆ పర్మిట్ రూంలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో పాటు సరైన మెయింటెనెన్స్ లేక.. తాగేవారికి నచ్చని రీతిలో ఉంటున్నాయి. దీంతో మద్యం ప్రియులు ఆ పక్కనే ఉన్న శివారు ప్రాంతాలకు వెళ్లి తాగడం సర్వసాధారణమైంది. గతంలో అలా ఇష్టం వచ్చినట్టు తాగి గొడవలకు దిగిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. అయినా పోలీస్, ఎక్సైజ్ శాఖలు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త మెనూ ప్రకారమే భోజనం అందించాలి

- ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ సందర్శనలో అదనపు కలెక్టర్
- స్వయంగా వంట చేసి, విద్యార్థులకు వడ్డింపు

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్

కలెక్టరేట్, ఫిబ్రవరి 9 : ఇటీవల విడుదల చేసిన నూతన మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఫుడ్ మెనూ, వంటశాల పరిశీలించారు. వారి కోసం ఆయనే స్వయంగా వంట చేశారు. ఆలూ కుర్మా, సేమియా పాయసం తయారు చేసి వడ్డించారు. వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యాబోధనపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, అవసరమైన సదుపాయాల కోసం తమను సంప్రదించవచ్చని, సలహాలు, సూచనలు కూడా చేయవచ్చన్నారు. అనంతరం బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి నిద్రించారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ నాగార్జున, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు, హాస్టల్ వెల్ఫేర్ అధికారి బోనాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విభాగంలో బదిలీలు

- రిజర్వాయర్ వారీగా డీఈలకు బాధ్యతలు

కార్పొరేషన్, ఫిబ్రవరి 9: నగరపాలక సంస్థలో అంతర్గత బదిలీల్లో భాగంగా ఇంజినీరింగ్ విభాగంలోనూ పూర్తిస్థాయిలో బదిలీలు చేపట్టారు. గతంలో నగరంలోని మంచినీటి సరఫరా మెరుగుపర్చేందుకు రిజర్వాయర్ వారీగా ఏఈలకు బాధ్యతలు అప్పగిస్తే ఈ సారి ఏకంగా డీఈలకు బాధ్యతలు అప్పగించడం గమనార్హం. ఈఈ యాదగిరికి హైలెవల్ నీటి సరఫరాతో పాటు డివిజన్లు 17, 18, 19, 38, 39, 56, చింతకుంట, మల్కాపూర్ బాధ్యతలు ఇవ్వగా, వీటికి డీఈగా టి.శ్రీనివాస్, ఏఈగా గట్టు స్వామి ఉన్నారు. అలాగే 20, 21, 22, 40, 57 డివిజన్లతో పాటు కొత్తపల్లి మున్సిపాలిటీ ఇవ్వగా డీఈగా ఎస్.లచ్చిరెడ్డి, ఏఈగా గట్టు స్వామి, 14, 15, 16, 36, 37, 54, 55వ డివిజన్లకు డీఈగా టి.శ్రీనివాస్, ఏఈగా గట్టుస్వామి, 1, 2, 3, 4, 5, 24, 25, 26, 27, 28, 29, 44వ డివిజన్లతోపాటు, దుర్శేడ్, గోపాల్‌పూర్, బొమ్మకల్ గ్రామాలకు డీఈగా అయూబ్‌ఖాన్, ఏఈగా గపూర్‌ను కేటాయించారు. వీటితో పాటు శానిటేషన్ వాహనాల నిర్వహణ, డంప్‌యార్డు నిర్వహణకు సంబంధించి డీఈగా లచ్చిరెడ్డి, ఏఈగా గట్టుస్వామిని కేటాయించారు. ఈఈ సంజయ్‌కి లో లెవల్ నీటిసరఫరాతో పాటు 33, 34, 35, 11, 12, 13వ డివిజన్ల బాధ్యతలు ఇవ్వగా, డీఈగా ఓం ప్రకాశ్, ఏఈగా గపూర్‌ను కేటాయించారు. 8, 9, 10, 32, 6, 45, 46, 48, 49, 50, 51, 52, 7, 30, 31, 47వ డివిజన్లకు డీఈగా వెంకటేశ్వర్లు, ఏఈగా టి.సతీశ్‌ను కేటాయించారు. వీటితోపాటు నర్సరీలు, వనమహోత్సవం, డివైడర్స్‌లో సుందరీకరణ, నిర్వహణకు సంబంధించి డీఈగా టి.శ్రీనివాస్, ఏఈగా గట్టు స్వామికి బాధ్యతలు ఇచ్చారు. డీఈ వెంకటేశ్వర్లుకు కోతిరాంపూర్, మార్కెట్ రిజర్వాయర్, హౌసింగ్‌బోర్డు నీటి సరఫరా బాధ్యతలు అప్పగించారు. డీఈ ఓం ప్రకాశ్‌కు భగత్‌నగర్, గౌతమినగర్, డీఈ లచ్చిరెడ్డికి ఎస్ఆర్ఆర్, కోర్టు రిజర్వాయర్లు, టి.శ్రీనివాస్‌కు మల్కాపూర్, రాంనగర్ రిజర్వాయర్లను కేటాయించారు. అలాగే స్మార్ట్‌సిటీ డీబీ సెక్షన్‌ను డీఈ వెంకటేశ్వర్లుకు, జనరల్ డీబీని డీఈ ఓం ప్రకాశ్‌కు అప్పగించారు.



చిగురుమామిడి: ఇందుర్తిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చామనపల్లిలో..

అపూర్వ సమ్మేళనాలు

జమ్మికుంట, ఫిబ్రవరి 9: 40 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న వారంతా తిరిగి ఒకే వేదికపై కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలు నెమరేసుకోవడంతోపాటు ఆటపాటలతో సందడి చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల 1984-85 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులను సన్మానించారు. అలాగే... ఇదే పాఠశాలకు చెందిన 1983-84 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. గురువులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, ఫిబ్రవరి 9: ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1982- 83 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 50 మంది పూర్వ విద్యార్థులు హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధాకర్, ఉపాధ్యాయులు అంజయ్య, అశోక్ రెడ్డి, న్యాయవాది చిట్టెంపల్లి వివేకానంద, అసిస్టెంట్ ఇంజినీర్ కృష్ణమూర్తి, వ్యాపారవేత్తలు రాజారెడ్డి, భాగ్యరెడ్డి, రాజకీయ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 9: చామనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2004-2005 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరయ్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రాజుకుమార్, రాంరెడ్డి, వలియొద్దిన్‌ను సన్మానించారు.

జమ్మికుంట: గురువులతో 1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

వీఆర్ఏల వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 9 : వీఆర్ఏల వారసులకు వెంటనే ఉద్యోగావకాశాలు కల్పించాలని పూర్వ వీఆర్ఏల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని భగత్‌నగర్‌లో ఆ సంఘ జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అధికారం చేపట్టి 14 నెలలు పూర్తయినా, ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో వీఆర్ఏల సంఘం నాయకులు మల్లేశం, మహేశ్, ప్రవీణ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రైవేటీకరణను పోరాటాలతో అడ్డుకుంటాం

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 9: ప్రజా రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయాలనే యాజమాన్య కుట్రలను పోరాటాలతో అడ్డుకుంటామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్‌రావు, రీజియన్ కార్యదర్శి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, కార్యదర్శి ఎడ్ల రమేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నగరంలోని ఆ యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని ఖండించారు. ఎలక్ట్రికల్ అద్దె బస్సులతో ప్రజలపై పడుతున్న ప్రభావం, సంస్థకు జరుగుతున్న నష్టంపై ఈనెల 13న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. అద్దె బస్సులతో నిర్వీర్యమవుతున్న ఆర్టీసీ కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికుల మీద ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి 13న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్న సదస్సుకు ఆర్టీసీ కార్మికుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'చట్టసభల్లోకి ఉద్యమనాయకులనే పంపించాలి'

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 9: చట్టసభల్లోకి విద్యాసంస్థలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను కాకుండా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల కోసం కొట్లాడిన ఉద్యమ నాయకులు, విద్యారంగంలో అనుభవం ఉన్న వారిని పంపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నపోయిన తిరుపతి కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన టీపీటీఎఫ్ సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యావ్యాపారులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైతే తమ ఎజెండా కోసం, తమ వ్యాపారాల కోసమే పని చేస్తారని విమర్శించారు. ధన రాజకీయాలను ఓడించి, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. సమావేశంలో గుంటి ఎల్లయ్య, వేల్పుల బాలయ్య, ఆర్ చంద్రశేఖర రావు, హరి కిషన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ చట్నీలో బొద్దింక

- ప్రశ్నించిన వినియోగదారుడిపై హోటల్ నిర్వాహకుల దురుసు ప్రవర్తన

చట్నీలో వచ్చిన బొద్దింక

జమ్మికుంట, ఫిబ్రవరి 9: పొద్దు పొద్దున్నే.. వేడి వేడిగా.. తనకు ఇష్టమైన బజ్జీల టిఫిన్ చేద్దామని ఓ హోటల్‌కు వెళ్లిన కస్టమర్ షాక్‌కు గురయ్యాడు. బజ్జీకి వేసిన చట్నీలో బొద్దింక ప్రత్యక్షమవడంతో ఆందోళన చెందాడు. ఈ ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని తెలంగాణ చౌక్ వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించేలా.. గత కొన్నేళ్లుగా ఓ వ్యక్తి హోటల్ నిర్వహిస్తున్నాడు. మున్సిపల్, తదితరుల అండదండలతో నడుస్తున్న ఆ హోటల్‌కు, ఆదివారం ఉదయం టిఫిన్ చేసేందుకు వచ్చిన ఓ కస్టమర్ బజ్జీ ఆర్డర్ చేశారు. నిర్వాహకులు పేపర్ ప్లేట్‌లో బజ్జీలు, దాని పక్కనే చట్నీ వేసి ఇచ్చారు. చట్నీలో ఎండు మిరపకాయ అనుకుని సదరు కస్టమర్ దాన్ని తీసుకుని కొరికేందుకు ప్రయత్నించాడు. అది మిర్చి కాదు.. బొద్దింకని గుర్తించాడు. టిఫిన్ అక్కడే పెట్టి వాంతులు చేసుకున్నాడు. చట్నీలో బొద్దింక వచ్చిందని నిర్వాహకులపై కస్టమర్‌తో పాటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, ప్రశ్నించిన కస్టమర్‌పై నిర్వాహకులు దురుసుగా ప్రవర్తించడం.. చట్నీలోని బొద్దింకను తీసేసి.. 'అయిందేదో ఐపోయింది కదా.. ఇంకేంది.. టిఫిన్ తినండి..' అంటూ కేర్ లెస్ సమాధానాలు కస్టమర్లను నివ్వెరపోయేలా చేశాయి. చట్నీలో బొద్దింక రావడంపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని కస్టమర్లు తెలిపారు.

వైభవంగా వసంతోత్సవం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 9 : మార్కెట్ రోడ్డు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉదయం మహాపూర్ణాహుతి భక్తి భావాన్ని నింపగా, చూర్ణోత్సవ, వసంతోత్సవాలు, చక్ర స్నానం వైభవంగా జరిపారు. సాయంత్రం శ్రీపుష్ప యాగం, ద్వాదశారాధన, సప్తావరణాలు, ధ్వజావరోహణ, ఏకాంతసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో సుధాకర్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం గోగుల ప్రసాద్ ఆధ్వర్యంలో స్వరోదయ సంగీత పాఠశాల నిర్వాహకుడు ముల్కల విజయ్ కుమార్ శిష్య బృందం కీర్తనలు అలరించాయి. బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా, వేంకటేశ్వరస్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం మార్క్‌ఫెడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శోభాయాత్రకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

పూజల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

నూతన నియామకం

జమ్మికుంట/హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 9: వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా కార్యదర్శి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల రాజ్‌కుమార్‌ను నియమిస్తూ ఆ సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సంస్థ జిల్లా వైస్ చైర్మన్‌గా హుజూరాబాద్‌కు చెందిన గాలి రాకేశ్‌ను నియమించారు. ఆదివారం హనుమకొండలో జరిగిన సంస్థ రాష్ట్రస్థాయి సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, వినియోగదారుడిని మేల్కొలిపే దిశగా పని చేయాలని, ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

నిరుపేద కుటుంబాలకు శ్రీసత్యసాయిబాబా ట్రస్ట్ చేయూత

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 9: నగరంలోని శ్రీసత్యసాయిబాబా మందిరంలో శ్రీసత్యసాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 54 మంది మహిళలకు కుట్టు మిషన్లు వితరణ చేశారు. అంతకుముందు శ్రీసత్యసాయి సేవా సంస్థల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలేపు లింగమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యసేవ కార్యకర్తల సమావేశానికి శ్రీసత్యసాయిబాబా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బాబా పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాబా సేవా బృందం సభ్యుడు మహేశ్ పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లను దెబ్బ తీసేందుకు సర్కార్ కుట్ర'

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 9: ముదిరాజ్‌లను రాజకీయంగా, ఆర్థికంగా దెబ్బతీయాలని రేవంత్ సర్కార్ కుట్ర చేస్తున్నదని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన సమగ్ర సర్వేలో సుమారు 50 లక్షలుగా ఉన్న ముదిరాజ్‌ల జనాభా, కాంగ్రెస్ సర్కారు నిర్వహించిన కులగణనలో 26 లక్షలకు తగ్గడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న బీసీ మంత్రులు పునరాలోచించి, బీసీ కులాల జనాభాపై రీసర్వే చేయించాలని కోరారు.

అంగన్‌వాడీల చలో ఢిల్లీకి తరలిరావాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 9: అంగన్‌వాడీ సిబ్బంది క్రమబద్ధీకరణను డిమాండ్ చేస్తూ, ఈ నెల 13న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు భారీగా తరలిరావాలని, తెలంగాణ అంగన్‌వాడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు ఈద రాజమణి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని మంకమ్మతోటలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా లక్షల మంది ఢిల్లీకి తరలిరానున్నట్లు తెలిపారు. సంఘం నాయకురాళ్లు మనీల, సునీత, రాధిక, రమాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీవీకి ఘన నివాళి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 9: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటించిన రోజును పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో పీవీ సేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పీవీ సేవా సమితి అధ్యక్షుడు, సిద్ధార్థ నగర్ కాలనీ అధ్యక్షుడు సాగి వీరభద్ర రావు, తూము వెంకట్ రెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మనోజ్ పాల్గొన్నారు.

చేస్తున్న పని ఇష్టంలేక యువకుడి బలవన్మరణం

గంగాధర, ఫిబ్రవరి 9 : చేస్తున్న పని ఇష్టంలేక మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్ పటేల్(25) మండలంలోని ఒద్యారం గ్రామ శివారులోని ఎస్వీజీ గ్రానైట్ క్వారీలో పని చేస్తున్నాడు. చేస్తున్న పని ఇష్టం లేకపోవడంతో ఇంటికి వస్తానని తల్లిదండ్రులకు ఫోన్ చేయగా.. ఇంటికి రావద్దని, అక్కడే పని చేయాలని తల్లిదండ్రులు సూచించారు. దీంతో మనస్తాపం చెందిన యువకుడు ఆదివారం ఉదయం క్వారీకి దగ్గరలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

రామడుగు, ఫిబ్రవరి 9: వెదిర గ్రామంలోని బస్టాప్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కొలపూరి మైసయ్య (72) దుర్మరణం చెందాడు. ఆదివారం సాయంత్రం బస్టాప్ సమీపంలో జాతీయ రహదారిని దాటుతుండగా గంగాధర వైపు నుంచి వస్తున్న ద్విచక్రవాహనం బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై మైసయ్య అక్కడికక్కడే మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సిఉంది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్టు పోయింది

★ చెన్నమల్ల సంతోష్ S/o. వేణుగోపాల్, గ్రా॥ రాజరాంపల్లి, మం॥ పెగడపల్లి జగిత్యాల జిల్లా. నా పాస్‌పోర్టు నాయొక్క ద్విచక్ర వాహనం పై రాజరాంపల్లి నుండి పెగడపల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో పడి పోయింది. పాస్ పోర్ట్ నెం॥ T6143455 దొరికిన వారు సంప్ర॥ 9550063982, 7095289534 (తగిన పారితోషికం ఇవ్వబడును.)

NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు కృషి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వీ నరేందర్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 9: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి విడుదలకు కృషి చేస్తానని కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వీ నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు రెండు నెలల్లో రిలీజ్ అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రైవేట్ టీచర్లకు హెల్త్ కార్డులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలుపొందాక లైబ్రరీలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు. స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి, విద్యార్థులు నిరంతరం పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. జూనియర్ కళాశాలల్లో ఫిజికల్ డైరెక్టర్లు, ప్రైమరీ పాఠశాలల్లో పీఈటీల నియామకానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు, అల్పోర్స్ విద్యాసంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ ఇటుక తయారీకి ఇసుక అక్రమ రవాణా

శంకరపట్నం, ఫిబ్రవరి 9: సిమెంట్ ఇటుకల తయారీదారులు ఎరడపల్లి శివారు వాగులో ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఎరడపల్లి శివారులోని వాగు నుంచి ఓ సిమెంట్ బ్రిక్స్ తయారీదారు ఇసుక ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తుండగా మోగురం అంజి ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. వాగులో ఇసుక తీయడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని అభ్యంతరం తెలిపారు. కాగా, తిరిగి సదరు సిమెంట్ బ్రిక్స్ తయారీదారు ఆదివారం ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో రైతులు ఆందోళన వ